నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :12 - సంచిక : 131 - పేజీలు : 6 - వెల:రూ : 3 - శుక్రవారం 27, సెప్టెంబర్ 2024







## హై లైట్స్

### తెలంగాణలో మరో రెండురోజులు కొనసాగనున్న వానలు..



తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



### పాఠశాల విద్యార్థులకు అలర్ట్..

హైదరాబాద్ - **వాస్తవ తెలంగాణ** : తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ-1) పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. దసరా సెలవుల అనంతరం ఈ పరీక్షలు జరగనున్నాయి. అక్టోబర్ 21 నుంచి 28వ తేదీ వరకు సమ్మెటివ్ అసెస్‌మెంట్ 1 పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి సెప్టెంబర్ 25 (బుధవారం)న ఉత్తర్వులు జారీ చేశారు..

### అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

హైదరాబాద్ - **వాస్తవ తెలంగాణ** : రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.




అందరు బాగుండాలి
అందులో మనం ఉండాలి



# సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు లేఖ



హైదరాబాద్ - **వాస్తవ తెలంగాణ** : తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే కట్టడాలు నిర్మించాల్సిందిపోయి.. ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించేందుకు.. సరైన ప్రణాళిక లేకుండా ఏకపక్షంగా ముందుకెళ్తున్నారు. దీనిపై పేద ప్రజలు చేస్తున్న ఆందోళనలను, వారి మనోవేధనను పరిగణనలోకి తీసుకోకుండా.. కేబినెట్ సమావేశంలో హైడ్రాకు మరిన్ని అధికారాలు కట్టబెట్టడం అన్యాయమన్నారు. హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రా ఆధ్వర్యంలో జరుపుతున్న కూల్చివేతలపై పునరాలోచన చేయాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరుతో ఓ విభాగాన్ని ఏర్పాటుచేసి, పేదలను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. సాధారణంగా.. ప్రభుత్వాలేవైనా నిర్మాణాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలనుకుంటాయి. చరిత్రలో నిలిచిపోయేలా పేదలకు నిలువ నీడ నిచ్చే ఇండ్లు, రోడ్లు, భవనాలు, బ్యారేజీలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు కట్టడం, ప్రజలకు ఉపయోగపడే ఇతర నిర్మాణాలపై దృష్టి సారించి ప్రజలకు మేలుచేసేందుకు ప్రయత్నిస్తాయి. కానీ, రేవంత్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా.. కూల్చివేతల ద్వారా పేరు తెచ్చుకోవాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. కనీస ప్లానింగ్ లేకుండా విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. దీన్ని సాకుగా తీసుకుని కాంగ్రెస్ సర్కార్.. నిర్మాణాత్మక ఆలోచనలకు, ప్రజోపయోగ మౌలికవసతుల నిర్మాణానికి డబ్బుల్లేవన్న కారణాలు చూపుతోందన్నారు. ఎలాంటి ప్రణాళిక లేకుండానే, హడావుడి చేసి నిత్యం వార్తల్లో ఉండే లక్ష్యంతో.. అక్రమ కట్టడాల పేరిట ఇండ్లను కూల్చివేసే మార్గాన్ని ఎంచుకుందని దుయ్యబట్టారు. ఈ ప్రక్రియను.. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చేపట్టి ఉంటే బాగుండేదని తెలంగాణ ప్రజల అభిప్రాయపడుతున్నారని గుర్తు చేశారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



అమరావతి - **వాస్తవ తెలంగాణ** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న మద్యంషాపుల ను రద్దు చేస్తూ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం విక్రయాలను ప్రభుత్వమే చేపట్టేందుకు ఎక్సైజ్ చట్టాన్ని సవరించారు. ఈ విధానాన్ని మారుస్తూ ప్రభుత్వం రిటైల్ లిక్కర్ షాపులకు అనుమతిస్తూ చట్ట సవరణ చేసింది. అక్టోబర్ 1 నుంచి కొత్త లిక్కర్ పాలసీ రాబోతుంది. ఇటీవల కొత్త లిక్కర్ పాలసీకి క్యాబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో టీడీపీ హయాంలో 2014-19 వరకు ఉన్న మళ్లీ పాత విధానంలోనే మద్యం దుకాణాల్లో లిక్కర్ విక్రయాలు జరపనున్నారు. మద్యం రిటైల్ వ్యాపారం మొత్తం ప్రైవేట్?కే అప్పగించనున్నారు. ప్రస్తుతానికి అసెంబ్లీ సమావేశాలు లేనందున ఆర్డినెన్స్ ద్వారా మద్యం షాపులను జారీ చేసింది. ఏపీ వ్యాప్తంగా 3396 వైన్ షాప్స్ ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికులకు పది శాతం దుకాణాలు కేటాయించనున్నారు. మరో 396 దుకాణాలను అదనంగా నోటిఫై చేయనున్నారు.



# మూసీ పరివాహ ప్రాంతాల్లో అధికారుల సర్వే.. రివర్ బెడ్‌లో నిర్మాణాలపై మార్కింగ్

హైదరాబాద్- **వాస్తవ తెలంగాణ** : రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేస్తున్నారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకుంటున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకుపైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరిపోనున్నాయి.

# జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి కొండా సురేఖ



**-మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో అటవీ,దేవాదాయ ,ధర్మాదాయ పర్యాటకశాఖ మంత్రి కొండ సురేఖ**

**వాస్తవ తెలంగాణ** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు...స్థానిక మీద కలెక్టర్ కార్యాలయంలో గురువారం మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్ష అటవీ శాఖ, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్డు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అటవీ, దేవాదాయ ధర్మాదాయ పర్యాటకశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొన్నారు..కలెక్టరేట్ ఆవరణంలో మంత్రి కొండ సురేఖ తో పలువురు మొక్కలు నాటారు. సమీక్ష అనంతరం మీడియా తో మాట్లాడారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**-మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ చేతుల మీదుగా అందజేత**

**-పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్**



చిలుకానగర్, సెప్టెంబర్ 26 ( **వాస్తవ తెలంగాణ** ):చిలుకా నగర్ డివిజన్ కి చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ట కీర్తన కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ %హది% నగర్ లో ఎంబీబీఎస్ 2 వ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/- రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ గౌతమ్ పూర్ చేతుల మీదుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

-అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం

-ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్, సెప్టెంబర్ 26 (వాస్తవ తెలంగాణ ):**అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. గురువారం ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో రజిత పరమేశ్వర్ రెడ్డి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారువెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. వెంకటేశ్వర కాలనీ,పద్మావతి కాలనీ ,సెవెన్ హిల్స్ కాలనీ లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి అతిత్వరలో 4కోట్ల నిధులతో పనులు ప్రారంభమవుతాయని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు వెంకటేశ్వర కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్ రెడ్డి ,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహ చారి ,పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ ,శ్రీకాంత్ ,సోమయ్య రాజేందర్ రెడ్డి, నరహరి ,రాజు చారి ,సురేష్ ,రవీందర్ ,ఆర్కే గౌడ్ ,సాయిలు ,ముకుందం ,కృష్ణ నాయక్, రైల్వే శ్రీను ,నాయక్ కాలనీవాసులు పాల్గొన్నారు

# చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో యుద్ధ ప్రాతిపదికన నూతన తరగతి గదుల పనులు

:కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల





**చిలుకానగర్, సెప్టెంబర్ 26( వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నర్సింహారెడ్డి గారికి చిల్కానగర్ డివిజన్లోని ఎంపీపీస్ ప్రభుత్వ పాఠశాలలలో అదనపు తరగతి గదుల గురించి రెండు రోజుల క్రితం వినతి పత్రం ఇచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తూ గురువారం చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి డి.ఈ . బుగ్గయ్య గౌడ్ మరియు వారి సిబ్బంది విచ్చేసి పాఠశాలకు తరగతి గదుల సంబంధించిన కొలతలను తీసుకోవడం జరిగింది. వెంటనే ప్రతిపాదనలు పూర్తి చేసి నూతన తరగతు గదులు పనులు పూర్తయ్యే విధంగా ఏర్పాటు చేస్తానని చెప్పడం జరిగింది. కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేకంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, అదేవిధంగా డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నరసింహ రెడ్డి లకు చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదుల సమస్య పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆదర్శంగా తీసుకోవాలి

- రాచకొండ కమిషనర్: సుధీర్ బాబు

**వాస్తవ తెలంగాణ** రిపోర్టర్ మల్కాజిగిరి: భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటం చేసి, మహిళల్లో పోరాట స్ఫూర్తిని నింపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ గారి పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలితెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన రాచకొండ సి పి సుధీర్ బాబు ఐపీఎస్ఈ రోజు రాచకొండ కమిషనరేట్ నేరేడుమెట్ లో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా సుధీర్ బాబు ఐపీఎస్ తో పాటు అధికారులు కార్యాలయ సిబ్బంది ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు




## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో

# పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి







రామంతాపూర్, సెప్టెంబర్ 26( **వాస్తవ తెలంగాణ** ): తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు, తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో తౌఫిక్ ,బొడ్డుపల్లి కృష్ణ ,దానయ్య , బోడుపల్లి రవి , డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,ఆకారపు అరుణ్ ,మదారి లింగం,లింగమయ్య, వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సోమయ్య,ప్రసాద్, మధు, ప్రభాకర్, నామ్ రాజి రెడ్డి ,విజయ్ భాస్కర్ గంగపుత్ర ,ఉపేందర్ రెడ్డి ,సతీష్ గౌడ్ ,శగా శ్రీధర్ ,సందీప్ ,భాస్కర్ ,మహేందర్ ముదిరాజ్ ,అనిల్ ,అశోక్ ,సాయి యాదవ్ ,ముదిగొండ విజయ్, అరుణ్ సాయి, జిత్తు, జంబులింగం, బాలరాజ్, బిక్షపతి, భీమేష్, చిన్న రాజేష్,పాల్గొన్నారు

# అస్సాం ముఖ్యమంత్రిని కలిసిన చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్






ఉప్పల్, సెప్టెంబర్ 26 ( **వాస్తవ తెలంగాణ** ):జిహెచ్ఎంసి కార్పొరేటర్ల అధ్యయన యాత్రలో భాగంగా గురువారం అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ తో గౌహతి లోని వారి క్యాంపు కార్యాలయం లో చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి సహచర కార్పొరేటర్లు అర్చన ,సునీత ,మీనా తదితరులు వారిని కలిసి మున్సిపాలిటీ లో నీ అభివృద్ధి పనులు వారి ప్రణాళిక విషయంలో చర్చించడం జరిగింది. అక్కడ అధ్యయనం అభివృద్ధి పనులను గ్రేటర్లో అమలుపరిచేందుకు ప్రయత్నిస్తామని కార్పొరేటర్ వెల్లడించారు. అస్సాంలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు గ్రహించినట్లు వెల్లడించారు.

# ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ: మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు





రామంతాపూర్, సెప్టెంబర్ 26( **వాస్తవ తెలంగాణ** ):రామాంతపూర్ డివిజన్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరరావు పాల్గొని ఐలమ్మ విగ్రహనికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ అణచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటనా పోరాటానికి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా వారందించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. స్వయం పాలన కోసం కొనసాగిన పోరాటంలో, పెద్ద ఎత్తున బహుజనులు భాగస్వామ్యం కావడం వెనుక నాటి వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య , ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి దానయ్య ,బొడ్డుపల్లి రవి ,కృష్ణ , బొడ్డుపల్లి జిత్తురాజేష్ ,భీమేష్ ,అనంద్ ,శంభులింగం ,శ్రీనివాస్, సాయి,విజయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు సంపత్ రావు ,తుట్ నరసింహ ,సురం శంకర్ ,చాంద్ పాషా ,ప్రశాంత్ గౌడ్ ,మద్దూరి శ్రీనివాస్ ,సాగర్ ,సాలార్ , చేగురి శ్రీను ,టోనీ , లక్ష్మి కుర్న ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బీ శాఖ సిపిఎం కార్యదర్శిగా కె. ఊర్మిళ ఎన్నిక





**ఉప్పల్, సెప్టెంబర్ 26( వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్-బి -శాఖ మహాసభ గురువారం ఉప్పల్ సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ కే. ఊర్మిళను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఎం ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా జే. వెంకన్న, కే. ఊర్మిళలు మాట్లాడుతూ కామ్రేడ్ దివంగత నేత సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఉప్పల్ నుండి నారాపల్లి వరకు నిర్మించే ఫ్లైఓవర్ కారిడార్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని వెల్లడించారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ నాయకులు ఆంజనేయులు, మేరీ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన
# కాంగ్రెస్ నేత తవిడ బోయిన గిరిబాబు




రామంతాపూర్, సెప్టెంబర్ 26( **వాస్తవ తెలంగాణ** ):భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణికని తెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు పేర్కొన్నారు.రామంతపూర్ రజక సంఘం దగ్గర వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి తవిడ బోయిన గిరిబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడీలపై గళమెత్తి భూపోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ పేరును కాంగ్రెస్ ప్రభుత్వం కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జం యాదగిరి, ఫైటర్ బాబు (నరసింహ ),బుర్ర నరసింహ, బుర్ర మహేందర్,రామంతపూర్ రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి రవి, మొగిలి లింగం, ప్రసాద్, అరుణ్ సాయి, చంద్రం, బుల్లెట్ అశోక్, లింగం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## చైతన్య సభను విజయవంతం చేద్దాం.
## నవీన్ కుమార్ దళిత జర్నలిస్ట్ ఫోరం కో కన్వీనర్.

జహీరాబాద్, సెప్టెంబర్ 25 ( **వాస్తవ తెలంగాణ** ): దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర చైతన్య సభను విజయవంతం చేద్దామని దళిత జర్నలిస్టు ఫోరం జహీరాబాద్ కో కన్వీనర్ నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఈ నెల 27 శుక్రవారం ఉదయం 11 గంటలకు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ దళిత జర్నలిస్టులకు నవీన్ తెలిపారు. దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యం, అభయ హస్థం పథకం కింద 12 లక్షల రూపాయలు ఇవ్వాలని, పత్రిక నిర్వహిస్తున్న దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, జర్నలిస్టుల అకాల మరణానికి పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా, దళిత జర్నలిస్టులకు నిరుద్యోగ భృతి 5000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం చైతన్య సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోరనున్నట్లు పేర్కొన్నారు. హక్కుల సాధనకు జహీరాబాద్ నియోజకవర్గం దళిత జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, చైతన్య సభను విజయవంతం చేయాలని కోరారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం
# ఆదర్శంగా తీసుకోవాలి.
### జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే



**వాస్తవ తెలంగాణ** ప్రతినిధి రామన్నపేటలివీరనారి చాకలి ఐలమ్మ పోరాటం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే అన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, భూమి, భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ వేడుకలలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు జాన్ ఆరోగ్య పరిస్థితి పరిశీలించిన ఎం జె ఎఫ్ జాతీయ కార్యదర్శి లక్ష్మణ్ మాదిగ



**వాస్తవ తెలంగాణ** రిపోర్టర్ మల్కాజిగిరి: మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు జర్నలిస్టు జంధ్యాల జాన్ అన్నా నిన్న బుధవారం రోజు అస్వస్థతగా ఉందని హాస్పిటల్ కి వెళ్ళగా... ఎం జె ఎఫ్ జాతీయ కార్యదర్శి లక్ష్మణ్ మాదిగ, జర్నలిస్ట్ మనోహర్ లు నిమ్స్ కు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.హాస్పటల్ ఓపి విభాగంలోనే పడిపోగా ఎడమచేతి,ఎడమ కాలు స్పర్శ కోలిపోవడంతో నిన్న రాత్రి చికిత్స చేసి ఎంఆర్ఐ స్కాన్ తీసి.బ్రెయిన్ లో రక్తం క్లాట్ అయినట్టుగా గుర్తించి చికిత్స చేస్తున్నారు.నిమ్స్ హాస్పిటల్ ఎమర్జెన్సీ బ్లాక్ మొదటి అంతస్తు బెడ్ నెంబర్ 91 లో చికిత్స తీసుకుంటున్నాడు.

## శ్రీ స్వామినారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 5వ నల్గొండ జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో ప్రతిభ ప్రదర్శన



సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 26 (**వాస్తవ తెలంగాణ** న్యూస్) :నల్గొండ శ్రీనగర్ కాలనీలోని బోధి యోగ మరియు ఫిట్నెస్ సెంటర్ వేదికగా నిర్వహించబడిన 5వ నల్గొండ జిల్లా స్థాయి యోగాసన పోటీలు ఘనవిజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో జిల్లావ్యాప్తంగా 125 మంది యోగాసన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నల్గొండ %=ఋా% గారు, ఆర్యసామాజ్ అధ్యక్షులు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. నల్గొండ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, యోగ టీచర్ సుష్మ గారి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.శ్రీ స్వామినారాయణ గురుకుల్ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పలు స్థానాలు కైవసం చేసుకున్నారు.10 నుంచి 14 సంవత్సరాల వయస్సు విభాగం:హేమనాథ్: 2వ స్థానంపి. కార్తిక్: 3వ స్థానంధనుష్: 4వ స్థానం14 నుంచి 18 సంవత్సరాల వయస్సు విభాగం:వి. అక్షయ్ వర్ధన్: 1వ స్థానంపి. సాకేత్: 2వ స్థానంఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు సెప్టెంబర్ 30, 2024న నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొననున్నారు.

## ఖిల్లా వరంగల్ లో
# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**వాస్తవ తెలంగాణ** – వరంగల్ న్యూస్: ఖిల్లా వరంగల్ మండల్ మామునూరు గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో కిల వరంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి ప్రకాష్ పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షులు కోటి 43వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ అరుణ విక్టర్ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సింగారపు అరుణ జిల్లా మాజీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి డివిజన్ నాయకులు షణ్ముఖ రెడ్డి, హనుమాన్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జయశంకర్ మాజీ ఎంపీటీసీ వెంకట అక్క గారు మామునూర్ గ్రామ అధ్యక్షులు లక్ష్మారెడ్డి గ్రామ సీనియర్ నాయకులు పార్టీ నాయకులు పార్టీలకు అతీతంగా ఈ యొక్క జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు



## ధీరవనిత చాకలి ఐలమ్మ
### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**వాస్తవ తెలంగాణ** ప్రతినిధి రామన్నపేటలినల్లగొండ : తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం ఆమె జయంతి సందర్భంగా నార్కట్ పల్లి పట్టణంలోని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగటి మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జి.ఓ 25 నుసవరించండిలంచ్ అవర్ లో నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు



ఆర్మూర్, సెప్టెంబర్ 26 **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి లిక్కీ. సావన్ కుమార్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అశాస్త్రీయమైన సర్దుబాటు ఉత్తర్వులు జీ.వో నెంబర్ 25 వెంటనే సవరించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అయిన ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం అనేది ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల చదువుకు ఆటంకపరచడమేనని నిరసిస్తూ లంచ్ అవర్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు జీవో నెంబర్ 25 సవరించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. జీ.వో 25 లో ఉన్న విధంగా 60 మంది విద్యార్థులు ఉన్న ఒక పాఠశాలలో 5 తరగతులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు ఒకేరోజు 18 సబ్జెక్టులు చెప్పడం కష్టతరమని అన్నారు. ఇటీవల బదిలీ పొంది రిలీవ్ కానీ ఎస్. జి.టి. ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి 317జీవోలో బాధిత ఎస్జిటి అందరినీ వారి వారి జిల్లాలకు పంపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్న ప్రవీణ్ ,అరవింద్, బ్రహ్మానందం, చంద్రశేఖర్ ,సురేష్ ,విజయ్ ,శ్రావణి ,రోజామణి ,రంజిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యన్మాయ శ్రామిక గొంతుకే “శ్రామిక మార్గం”




- **అభ్యుదయ కవి, కళాకారుడు ఎన్.కె.మీరా.**
- **జవహర్ నగర్ లో మూడవ సంచికను ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు.**
- **ప్రజల పత్రికగా శ్రామిక మార్గం అని సంపాదకులు మోహన్ బైరాగి స్పష్టం.**

**వాస్తవ తెలంగాణ** రిపోర్టర్ జవహర్ నగర్ : భూర్జువ ఉంపుడుగత్తే పత్రికలకు ప్రత్యన్మాయమే శ్రామిక గొంతుక “శ్రామిక మార్గం” మాస పత్రిక అని అభ్యుదయ కవి, కళాకారుడు షేక్ మీరా స్పష్టం చేశారు. సెప్టెంబర్–25, 2024, గురువారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు విగ్రహాల వద్ద జరిగిన కార్యక్రమానికి ఇఫ్టూ నేత షేక్ షావలి అధ్యక్షత వహించారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రామికలోకం తమ మనుగడలో బాగంగా జరుపుతున్న ఉద్యమాలకు సంఘీభావంగా, వారి హక్కుల పరిరక్షణను ఎత్తిపడుతూ, పీడిత ప్రజల మాస పత్రికగా ముందుకు తెస్తున్న సంపాదకులు మోహన్ బైరాగి అని వివిధ ప్రజాసంఘాలకు చెందిన నేతలు అభినందించారు. ఇటీవల ప్రపంచీకరణ, ప్రవేటీకరణ కార్పొరేటీకరణ, కాషాయి కరణ వేగంగా అమలు జరుగుతున్న సందర్భంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు శ్రామిక వర్గం తమ జీవన మనుగడ కొరకు తీవ్రంగా ఉద్యమిస్తున్నారని అన్నారు. పత్రిక సంపాదకులు మాట్లాడుతూ రెక్కలు, ముక్కలు చేసుకొని ,దేశానికి సంపదలు స్రుష్టిస్తున్న కార్మిక జీవితాలు నేడు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో శ్రామిక మార్గం లాంటి ప్రజల పత్రిక అవసరాన్ని గుర్తించి తెస్తున్న భావజాల మాస పత్రికను ఆదరించాలని మోహన్ బైరాగి పేర్కొన్నారు. మొదటి సంకను జగద్గిరి గుట్టలో సామాన్య భవన నిర్మాణ కార్మికుడే ఆవిష్కరించి, రెండవ సంచికను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, నేడు స్థానిక జవహర్ నగర్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల మూడవ సంచిక ఆవిష్కరణ జరగడం వలన ఎంతో స్ఫూర్తిని, సంత్రుప్తిని అందించిందని అన్నారు. ఈసందర్భంగా శ్రామిక మార్గం మాస పత్రిక వారి ఆశయాలకు, ఆకాంక్షాలకు అణుగుణంగా నడిచే క్రమంలో తమవంతు పాత్ర, సహకారం తప్పక ఉంటుందని ఇఫ్టూ నేత శివబాబు, డి.యాదన్న, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్, సిపిఐ నర్సింహా, పిడిఎం చంద్రమౌళి, పికెఎం డి.జాన్, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, ఐపిఓడబ్ల్యూ పి.సునీత, భహుజన సత్త బండకింది సింగరాయ గౌడ్, బీసి నేత వడ్డెర నర్సింహా, ఎమ్మార్పీఎస్ కె. వెంకటేష్, బీఎస్పీ బిర్రు యాకస్వామి, టిడిపి చెన్నాపురం యాదన్న, మారోజు సోమయ్య, దక్షిణ భారత దేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్, టివిఐవి మబ్బుబాలు, సిపిఐ జగద్గిరి గుట్ట ఉమామహేశ్వర్, క్రాంతి కళాబ్రుందం వి.వెంకటాచారి మరియు తధితురులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ముగిసిన ఇది మంచి ప్రభుత్వం 100 రోజులలో ప్రజలకు చేసిన సేవలు కార్యక్రమం.



కర్నూలు జిల్లా ఆలూరు సెప్టెంబర్ 26 **వాస్తవ తెలంగాణ** న్యూస్: ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం పరిధిలోని రామదుర్గం గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసం పాలన కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ప్రియతమ నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పి తిక్కరెడ్డి హాజరై మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో కూడా కల్తీ చేసి ప్రజలను అనారోగ్య పాలు చేశారు కానీ తిరుపతి వెంకన్న స్వామిని మోసం చేసిన వారు ఎవరు చరిత్రలో బాగుపడలేదని ఆయన తెలిపారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ రాబోవు దినాలలో ప్రజలకు అన్ని మంచి సంక్షేమ పథకాలే అందజేస్తామన్నారు. దీపావళి పండుగ సందర్భంగా మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం ముమ్మరంగా కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా త్వరలోనే రవి సీజన్లో పంటలు వేసుకునే రైతుల కొరకు పప్పు శనగలు సబ్సిడీ ధరలకే నాణ్యమైన విత్తనాలు రైతులకు అందజేస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి, మరియు జనసేన, బిజెపి నాయకులు, మండల కన్వీనర్లు, సర్పంచులు వార్డు నంబర్లు బూత్ కన్వీనర్లు క్ల?చర్ నంబరలుమాజీ ఎంపిటిసి, మాజీ జెడ్పిటిసి, టిడిపి, నాయకులు, కార్యకర్తలు, టి ఎన్ ఎస్ ఎఫ్, బి వి జి గ్రూప్, ఆరు మండలాల టిడిపి జనసేన బిజెపి నాయకులు, రైతులురైతుసంఘంనాయకులు, ప్రజలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నవాబ్ పేట్ - పోతులబోగూడ రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీ రఘునందన్ రావును కోరిన అశోక్ సాదుల



శివ్వంపేట – **వాస్తవ తెలంగాణ** న్యూస్: మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని నవాబ్ పేట్, లచ్చిరెడ్డిగూడెం, గోమారం, చంది, ఉ సిరికపల్లి, భీమ్లాతాండ, పాంబండ, పోతులబోగూడ గ్రామాల మీదుగా వెళ్తున్న రెండు వరుసల రహదారి విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నందున ఆయా గ్రామాల ప్రజలు తరచు రోడ్డు ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఇటీవలే కురుస్తున్న వర్షాలకు ఆ మట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయి చాలా ఇబ్బంది అవుతుందని, ఈ రెండు వరుసల రహదారి విస్తరణకు సెంట్రల్ రోడ్ ఫండ్స్ నుండి నిధులు గత రెండు సంవత్సరాల క్రితమే విడుదలయ్యాయని, ఈ రోడ్డు పనులు ప్రారంభించి దాదాపుగా పదకొండు నెలలు కావస్తున్న రోడ్డు పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయని వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తిచేయాలని భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు నివాసానికి వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అశోక్ సాదుల వినతి మేరకు రఘునందన్ రావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని మాట్లాడడం జరిగింది.అలాగే వెల్దుర్తి నుండి సికింద్రాబాద్ వరకు వెళ్ళే బస్సును యధావిధిగా నడపాలని అశోక్ సాదుల వినతి పత్రంలో కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి, శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మాజీ సర్పంచులు పనసా రెడ్డి, ఆంజనేయ చారి, మండల ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, నాగేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,బూత్ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎల్ హెచ్ పి లకు వైద్యాధికారుల వేదింపులు సరికాదు



సదాశివపేట **వాస్తవ తెలంగాణ** న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్: ఎమ్ ఎల్ హెచ్ పి లకు నెలకు 41 వేల జీతాన్ని చెల్లించాలని ఫీల్డ్ లెవల్లో వాష్ రూమ్ లు ,మంచినీటి సౌకర్యం కరెంటు వసతిని ప్రభుత్వ భవనాలను పల్లె దవఖానాలను వెంటనే నిర్మించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ అన్నారు. గురువారం సంగారెడ్డిలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ల సమస్యల పరిష్కారం వీడియో కాల్ అటెండెన్స్ సవరించాలని కోరుతూ జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చంద్రకళతో కలిసి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిన్ ప్రసాద్ మాట్లాడుతూ ఎం ఎల్ హెచ్ పి వైద్యులు పనిచేస్తున్న చోట అభద్రతాభావం ఉంటుందని పోకిరిలో మద్యం తాగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమకు సెక్యూరిటీని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ భవనాల్లో పల్లె దావఖా నాలు నడుస్తున్నాయని కరెంట్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఎం ఎల్ హెచ్ పి ల వైద్యులు చెల్లిస్తూ విధులను కొనసాగిస్తున్నారని ఆయన చెప్పారు. ఎం ఎల్ హెచ్ పి ల సమస్యలను పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకువచ్చిన ఆమె స్పందించకపోవడం దారుణమని ఎం హెల్ హెచ్ పి లకు జిల్లాలో భద్రత కల్పించడంలో వైద్యశాఖ పూర్తిగా వైఫల్యం చెందిందని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే హెచ్ పీ ల సమస్యలను పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారిని కోరడానికి వచ్చే ఎం ఎల్ హెచ్ పి లను వారి వివరాలు సేకరించి వేధింపులకు దిగడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. జిల్లా వైద్య అధికారుల తీరు మార్చు కోకుంటే రాష్ట్ర స్థాయిలో పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి



చిట్యాలచాకలి ఐలమ్మ 129వ జయంతి ఘనంగా నిర్వహించారు సదాశివపేట **వాస్తవ తెలంగాణ** న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో చిట్యాల చాకలి ఐలమ్మ 129 జయంతి ఘనంగాస్ఫూర్తితో భూమికోసం పోరాటం సి పి ఐ పట్టణ కార్యదర్శి వినోద: భూమి కోసం భుక్తి కోసం పోరాడిన దొరల ను తన మాటల తూటాలతో మహిళల్లో పోరాట ప్రతిమాను నింపిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమందరం భూమి కోసం మరోసారి పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద అన్నారు. గురువారం సదాశివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొరల కొమ్ముకాసు పాలన సాగిస్తున్నాయని పేద ప్రజల బతుకులు మాత్రం బాగుపడడం లేదన్నారు. ప్రతి పేదవాడికి భూమి భుక్తి కల్పించాలని లక్ష్యంతో భూ పోరాటాలు చేసి దొరల భూములను పంచిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాజోద్దీన్, శాంకరప్ప, ముస్తఫా, సాదిక్ అలీ, బుజ్జమ్మా, బిపాషా

# కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం





చేగుంట, **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలని రాష్ట్ర అటవీ దేవాదాయ ,ధర్మాదాయ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములను చేయాలని కోరారు.పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా వస్తుందన్నారు.వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనమహోత్సవం అంటారని తెలిపారు మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడతారన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డిఎఫ్ఓ జోజి ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్ర అంటేనే - త్యాగ ధనుల చరిత్ర అటవీదేవాదాయ ,ధర్మాదాయ , పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ





చేగుంట, **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్.: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయం లో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని, ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించేతత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దొరలు, జమిందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధన్నారు. ఆమె స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత దేశాన్ని నిర్మిద్దాం




సదాశివపేట – వాస్తవ తెలంగాణన్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.కేంద్ర ప్రభుత్వము స్వచ్ఛభారత్ ని నిర్మించాలనే లక్ష్యంతో చేపట్టిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను శ్రమదానం ద్వారా తొలగించడం జరిగిందని తెలిపినారు. ప్రపంచంలో ప్లాస్టిక్ వ్యర్థాలు అత్యధికంగా ఉన్న దేశాలలో భారతదేశం ముందుందని, దానికి కారణము వ్యర్థాలను రీసైకిల్ చేసే వ్యవస్థ దేశంలో లేకపోవడం అని దీని ద్వారా పశువులు జీవరాశులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిని చనిపోవడం బాధాకరమని తెలిపినారు. అదేవిధంగా దేశములో ప్లాస్టిక్ కాలుష్యం ఏర్పడి మానవ జీవితము ప్రమాదంలో పడిందని, ప్రజలు ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా వారిలో అవగాహన తీసుకుని రావలసిన బాధ్యత యువతరానిదే అని తెలిపినారు. ప్లాస్టిక్ అనేది అత్యంత కాలుష్యమైనటువంటి పదార్థమని దీనిని నివారించడంలో అందరూ భాగస్వామ్యలము అవుదామని తెలిపినారు. మనమందరము ప్లాస్టిక్ ని పూర్తిగా వాడడం తగ్గిస్తే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని ప్లాస్టిక్ వాడటం వల్ల ఎటువంటి అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపినారు అనంతరం ప్లాస్టిక్ వ్యర్థాల పై అవగాహన కల్పించుటకు సంగారెడ్డి టౌన్ లో ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపినారుఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ, డాక్టర్ సుమతి డాక్టర్ వాణి డాక్టర్ సదయ కుమార్ ఇతర అధ్యాపకు బృందము తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆదర్శమూర్తి వీరనారి ఐలమ్మ



సదాశివపేట – **వాస్తవ తెలంగాణ** న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. బ్రిటిష్ కాలంలో తెలంగాణ ప్రజలు ఒకవైపు వలస పాలన పై పోరాటం చేస్తూనే మరియొక వైపు భూస్వాములకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొనడం జరిగిందని తెలిపినారు. భూస్వాములకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి మహిళా చాకలి ఐలమ్మని ఈమె శ్రీజాతికె ఆదర్శమని భూస్వాములు ఎన్ని ఇబ్బందులు పెట్టినా వారి నుండి తెలంగాణ ప్రజలను విముక్తి చేయడంలో తన పాత్రను నిర్వహించిన మాతృమూర్తి అని తెలిపినారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సుమతి డాక్టర్ జోష్ణ డాక్టర్ వాణి డాక్టర్ సదయ కుమార్, సీనియర్ అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ:

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...



**వాస్తవ తెలంగాణ** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు... మెదక్ మండలం తిమ్మా నగర్ గ్రామంలోఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...భూస్వాములను, జమీందారులను, పెత్తందారులను ఎదురొడ్డి సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ అని రజక సంఘం పెద్దలు కొనియాడారు.గురువారం తిమ్మానగరం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు తిమ్మా నగర్ రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామ చావడి సమీపంలోని రజక సంఘా%శీ% నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బ%శీ%గా మాజీ ఉపసర్పంచ్ సిద్ రాములు మాట్లాడుతూ మహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నదని అన్నారునాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ. ఆమె పోరాటాలు,చరిత్ర ప్రతి గడపకూ చేరాలన్నారు.మనమంతా ఆమె బాటలో నడవడమే ఆమెకు సరైన నివాళన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు ముత్యాలు భాను మహేందర్ రాములు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

# వెట్టిచాకిరి చేతులతో బంధుకులు పట్టించి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ: నీలం మధు

## ఆ మహనీయుల స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన..

## నీలం మధు ముదిరాజ్..చిట్కుల్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



పటాన్చెరు, **వాస్తవ తెలంగాణ** న్యూస్: వెట్టిచాకిరి చేతులతో బంధుక్లు పట్టించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక సోదరులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు.నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ మరియు బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నీలం మధు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్,ఆంజనేయులు,నారాయణ రెడ్డి, చాకలి సత్తయ్య, చాకలి కృష్ణ,చాకలి బాబు,నర్సింలు,యాదయ్య, కిషోర్,గోపాల్, రజక సంఘం సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# పసిబిడ్డ పై 'కొండా' ప్రేమ



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు....
మంత్రి కొండా సురేఖ పసిపిల్లల పై తనుకున్న మమకారాన్ని, ఆప్యాయతానురాగాలను మరోసారి చాటుకున్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి పై కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు అక్కడికి వచ్చిన మంత్రి సురేఖ బయట ఓ సీనియర్ మహిళా కానిస్టేబుల్ చేతిలో పసిబిడ్డను చూసి, కాన్వయ్ ఆపి ఆమె దగ్గరకు వెళ్ళారు. ఎండగా వుండటంతో ఆ బాలుడికి మంచినీళ్ళు తాగించి, పసిబిడ్డ తల్లి వివరాలను ఆరా తీశారు. బాబు తల్లి కూడా తనతో పాటు విధులను నిర్వహిస్తున్నారని ఆమె చెప్పటంతో మంత్రి సురేఖ బాబు తల్లి, కానిస్టేబుల్ శ్రీలతను పిలిచి మాట్లాడారు. వారిద్దరినీ తనతో పాటు కాన్వాయ్ లో కలెక్టరేట్ కార్యాలయంలోకి తీసుకుని వెళ్ళారు. పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ మహిళా కానిస్టేబుల్ పరిస్థితిని వివరించి మరోచోట డ్యూటీ వేయాలని ఆదేశించారు.

# చాకలి ఐలమ్మ మహిళ లోకానికి గర్వకారణం

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్లో ఘనంగా చాకలి ఐలమ్మ 129వ వేడుకలు



పటాన్చెరు, **వాస్తవ తెలంగాణ** న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ మహిళ లోకానికి గర్వకారణం అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ స్మరించుకున్నారు. గురువారం మండలంలోని చెట్కుల్ గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలలో నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో రజకర్లపై విరోచితంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి మహిళ లోకానికి గర్వకారణం అన్నారు. మహిళ కళాశాలకు చాకలి ఐలమ్మ పేరును ప్రభుత్వం పెట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. చాకలి ఐలమ్మ కుటుంబీకులకు ఇదే నిజమైన నివాళి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు రజక సంఘం నాయకులు యువసేన సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్ మీడియా సమావేశం



గుమ్మడిదల, **వాస్తవ తెలంగాణ** న్యూస్: సంగారెడ్డి జిల్లా ప్యారనగర్ లో ఎర్పాటు చేస్తున్న డంపుయార్డుని నిలిపివేయండి డంపుయార్డుపై రాజకీయాలు వద్దు,రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేద్దాం,అన్నిపార్టీలు ఏకమై సమిష్టికృషితో డంపూయార్డుని నిలిపేద్దాం అప్పుడు ఇప్పుడు ఎప్పుడైన డంపూయార్డుకి నేను వ్యతిరేకం నేను అప్పట్లోనే డంపుయార్డు వద్దంటూ జిల్లా పరిషతులో మాట్లాడిన,ఎమ్మెల్యేకి,అప్పటి మంత్రికి వినతిపత్రం కుడా ఇచ్చిన మంత్రి దామోదర్ పిలిస్తేనే మేము మంత్రి దెగ్గరికి వెళ్ళాము,డంపుయార్డుపై వచ్చేనష్టం పూర్తిగా వివరించాను,మంత్రి సానికులంగా స్పందించారుడంపూయార్డుపై రాజకీయ నాయకుల చేస్తున్న వివాదాలు ఆపండి డంపూయార్డుని నిలిపివేసి మండల ప్రజలకు బహుమానంగా ఇద్దాం

# అనామక బౌలర్‌ను ఎదుర్కోలేక..

## రెండుసార్లు ఔటైన కోహ్లీ

అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం, టన్నులకొద్దీ పరుగులు, లెక్కలేనన్ని రికార్డులు.. ఇలా ఎన్నో ఘనతలు సాధించిన విరాట్ కోహ్లీ ఓ అనామక బౌలర్‌ను ఎదుర్కోలేక పోయాడు. బంగ్లాదేశ్‌తో కాన్పూర్‌లో జరుగబోయే రెండో టెస్టుకోసం నెట్స్‌లో సాధన చేస్తున్న కోహ్లీకి ఓ యువ బౌలర్ షాకిచ్చాడు. అంతుపట్టని బౌలింగ్‌తో, వైవిధ్యంతో విరాట్‌ను బోల్తా కొట్టించాడు. అలాగని ఒకసారి కాదు రెండుసార్లు వికెట్ తనను రెండు సార్లు ఔట్ చేసిన బౌలర్‌ను కోహ్లీ నీ వయసెంత? అని అడిగాడు. మరింత కష్టపడు జట్టులోకి వస్తావ్ అని ఆ నెట్ బౌలర్‌పై ప్రశంసలు కురిపించాడు. కోహ్లీ తనను మెచ్చుకోవడంతో ఆ యువ పేసర్ ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. ఇంతకు అతడి పేరు ఏంటంటే..? జంషెడ్ అలామ్లక్నోకు చెందిన అతడు కోహ్లీకి బౌలింగ్ గురించి ఏం చెప్పాడంటే.. 'నేను నెట్స్‌లో కోహ్లీకి 24 బంతులు సంధించాను. 135 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాను. రెండుసార్లు కోహ్లీ వికెట్ సాధించాను. కోహ్లీ ప్రశంసతో నాకు చంద్రుడిపై తేలిపోతున్నట్టుగా ఉంది' అని 22 ఏండ్ల జంషెడ్ తెలిపాడు. ఇక చెపాక్‌లో 6, 17 పరుగులతో నిరాశపరిచిన కోహ్లీ భారీ స్కోర్ బాకీ ఉన్నాడు. తొలి టెస్టులో బంగ్లాదేశ్‌ను చిత్తుగా ఓడించిన టీమిండియా సిరీస్ పట్టేయాలనే పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్‌లోనైనా విరాట్ 30 టెస్టు సెంచరీ కొట్టాలని యావత్ భారతం కోరుకుంటోంది.

# క్రీడలు




# సినిమా



## సూపర్ స్టార్ మహేశ్‌కి జోడీగా చెల్సియా.. ఇండోనేషియా బ్యూటీని ఫిక్స్ చేసిన జక్కన్న..!

ఎ టాలీవుడ్ జక్కన్న సూపర్ మహేశ్ బాబుతో యాక్షన్ అడ్వెంచర్ మూవీని తెరకెక్కించనున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమాని ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీకి ఎస్ఎస్ఎంబీ29కి సంబంధించి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే సెట్స్‌పైకి మూవీని తీసుకెళ్లనున్నట్లు తెలుస్తున్నది. ఆర్ఆర్ఆర్ మూవీతో రాజమౌళి పాన్ ఇండియాను దాటి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నది. ఈ క్రమంలో ప్రతి అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా ఎవరిని తీసుకుంటారనేది చర్చనీయాంశంగా మారింది. పలువురు బాలీవుడ్ హీరోయిన్ల పేర్లు వినిపించినా.. తాజాగా విదేశీ బ్యూటీ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది.అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని మహేశ్ సినిమాలో ఇండోనేషియా బ్యూటీ చెల్సియా ఎలిజిబెత్‌ని ఎంపిక చేసినట్లు టాక్. అలాగే, మరో ఇద్దరు విదేశీ బ్యూటీల పేర్లు సైతం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉన్నది. వచ్చే నెలలో ఈ చిత్రంపై అధికారికంగా ప్రకటన చేసే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఇక ఇటీవల మహేశ్ కొత్త లుక్ అందరికీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. గతంలో ఎన్నడూ కనిపించని విధంగాలాంగ్ హెయిర్, గడ్డం, మీసకట్టుతో పలుచోట్ల దర్శనమిచ్చారు. జక్కన్న మూవీ కోసమే మహేశ్ కొత్త అవతారమని భావిస్తున్నారు. మరో వైపు మహేశ్ లుక్ కోసం విదేశాల నుంచి హెయిర్ స్టయిలిస్టలను సైతం పిలిపించబోతున్నారని.. త్వరలోనే కొత్త లుక్‌లో కనిపించే అవకాశాలు లేకపోలేదని సమాచారం. మూవీలో మహేశ్ లుక్ కోసం టీమ్ ఎనిమిది లుక్స్‌ని సిద్ధం చేసిందని.. ఇందులో ఫైనల్ డిసైడ్ చేయాల్సి ఉందని టాక్ నడుస్తున్నది.ఈ మూవీకి రాజమౌళి 'గరుడ' అని టైటిల్‌ని ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. విజువల్ డెవలప్‌మెంట్ ఆర్టిస్ట్ టీపీ విజయన్ ఇన్‌స్టాలో చేసిన బంగారు వర్ణంలో ఉన్న గద్ద రెక్కలకు సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తూ.. ఎస్ఎస్ఎంబీ29 అంటూ హ్యాట్‌టాగ్ ఇచ్చారు. దాంతో ఈ మూవీకి గరుడ టైటిల్ అని వార్తలు వచ్చాయి. అయితే, కొద్దిరోజుల కిందట రాజమౌళి సైతం స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. బహుబలి తర్వాత తాను చేయబోయే ప్రాజెక్టు గరుడ అని వెల్లడించారు. పూర్తి వివరాలను మాత్రం చెప్పలేదు. ప్రస్తుతం మహేశ్, రాజమౌళి మూవీ అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ టీమ్ ఎప్పుడు అభిమాలకు అప్‌డేట్ ఇస్తుందో వేచి చూడాల్సిందే.

# నూతన మండల విద్యా శాఖ అధికారి సత్యనారాయణ..





తూప్రాన్ – **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి నవీన్ : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని, తూప్రాన్ మండలాన్ని జిల్లా, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లో నిలుపుతామని, ప్రతి విద్యార్థి గురువును గుండెలో పెట్టుకొనేలా తీర్చిదిద్దుతామని, ఉత్తమ ఫలితాలకోసం మార్పు తెస్తాం అని తూప్రాన్ మండల నూతన విద్యా శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడు మనస్ఫూర్తిగా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో చొరువ తీసుకొని నాణ్యమైన విద్య తోపాటు సామాజిక స్పృహ కలిగిస్తే అట్టి విద్యార్థి ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకొని బోధించిన గురువును జీవితాంతం గుండెల్లో పెట్టుకొని పూజిస్తారని తెలిపారు. అలాంటి మార్పు వస్తే ఆ విద్యార్థి తోపాటు వారి కుటుంబం సైతం ఎదిగి ప్రయోజనం పొందుతుందని అన్నారు. తెలంగాణలో ఖాళీగా ఉన్న ఎం.ఈ.ఓ పోస్ట్ లను పదోన్నతులు కల్పించి భర్తీ చేశారని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో సాధన చేసే ప్రయత్నం కొనసాగిస్తే మనం ఊహించిన దానికంటే ఎక్కువగా ఫలితం ఉంటుంది అని అన్నారు. ఒక ఉపాధ్యాయుడు తాను చదువు చెప్తే విజ్ఞానం సముపార్జించి ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత అట్టి ఉపాధ్యాయున్ని జ్ఞాపకం ఉంచుకుంటే వారి జన్మ ధన్యమని అన్నారు. విద్యార్థుల ఆర్థిక స్థితిగతులు బాగలేక ప్రభుత్వ పాఠశాలలో చేరుతారని అలాంటి వారికి ఉపాధ్యాయులు దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్య, మానసిక పరివర్తన మార్పు తెస్తే తూప్రాన్ మండలాన్ని జిల్లా లోని కాకుండా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పిల్లల్ని దృష్టిలో ఉంచుకుని వారి తల్లి,తండ్రి, కుటుంబం పూర్తి బాధ్యతను ఉపాధ్యాయుడు తీసుకొని విద్యా భోధన చేసి ఆదర్శంగా నిలువాలని ఉద్బోధించారు. మండల ఎఫ్.ఎల్. ఎన్ నోడల్ అధికారిగా గత ఏడాది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి జిల్లాలో మొదటి స్థానం లో నిలిపినట్లు తెలిపారు. తూప్రాన్ హైస్కూల్ లో ప్రభుత్వం ద్వార ఐదు మంది విద్యార్థులకు సంవత్సరానికి 12 వేల చొప్పున ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ మంజూరు చేయించినట్లు వివరించారు. తూప్రాన్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్ లలో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సవరించి మార్పు తీసుకవస్తా అని అన్నారు. ఉపాధ్యాయుని చిన్న చొరవతో విద్యార్థి జీవితం మారడం తోపాటు అతని కుటుంబం లో సముల మార్పు వచ్చి ఉపాధ్యాయులను జ్ఞాపకం ఉంచుకుంటారని అన్నారు. ఒక ఉపాధ్యాయునికి అంతకంటే ఎక్కువ తృప్తి ఎక్కడా లభించదని, డబ్బు ఇస్తే ఉండదని కేవలం విద్యార్థులు అందించే ఆప్యాయత, అనురాగం, ప్రేమ శాశ్వతంగా నిలిచిపోయి చరిత్రలో ఉంటుందని అన్నారు. తూప్రాన్ మండలంలో ఏదైనా పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. మంచిగా ఉంటే నా వరకు తీసుకురావాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, డాటా ఎంట్రీ ఆపరేటర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చాకలిఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలి..129వ జయంతి



**వేడుకల్లో నాగారం బిజేపీ జువల్లి నరేష్.**
**ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి...**

కీసర మండల **వాస్తవ తెలంగాణ** న్యూస్/ నాగారం మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో జూపల్లి నరేష్ అధ్యక్షతన 129వ జయంతి ఈ కార్యక్రమమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి హాజరయ్యారు.తెలంగాణ తెగువ చాటి చెప్పినా వీరా వనిత... కాళ్ళు మొక్త బాంచన్.. అనే పదానికి విముక్తి కల్పించిన యోధురాలు చాకలిఅయిలమ్మ., స్త్రీ జాతినీ చైతన్య పరిచిన నిప్పు కనికా .తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచి, భూమికోసం ,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె ఎంతో శ్రమించింది.చిట్యాల(చాకలి) ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పువ్వుల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ జయంతినీ అధికారకంగా చెయ్యకపోవడం దురదృష్టకరం.తెలంగాణ కోసం ఆమె అలుపెరుగని పోరాటం చేశారు.ఆమె చేసినా త్యాగాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరిచింది. గతంలో ఉన్నా కేసీఆర్ ప్రభుత్వం అయినా అధికారకంగా నిర్వహించడం జరిగింది. ఇకనైనా ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండి పై నిర్మించాల్సింది అని కోరాడం జరుగుతుంది.ఆమె చేసినా పోరాటాలు ప్రజలకు తెలిసేలాగా.. చూడాలని ఈ ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ బిజెపి నాయకులు కౌన్సిలర్ బ్రిజ్జి శ్రీనివాస్ గౌడ్, తడిసిన సూర్య ,శేఖర్ రెడ్డి రవీందర్ ,నక్క కిషోర్, జంగారెడ్డి పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్ కర్ర, వెంకటేశ్వర ,సతీష్ రెడ్డి ,గంద్ర కమలాకరు, రమేషు ,సురేందర్ రెడ్డి ,రాజశేఖర్, సందీప్ అదేవిధంగా బీజేపీ నాయకులు ఐలమ్మ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

## -తెలంగాణ నుంచి 60 మంది ప్రతినిధులు



కుత్బుల్లాపూర్ – **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి దుర్గారావు : ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి మూడు రోజుల పాటు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకృష్ణ జన్మస్థలం మధుర (బృందావన్)లో జరుగుతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య తెలిపారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావు అధ్యక్షతన జరగనున్న ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు 60 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. మన రాష్ట్రం నుంచే కాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్, న్యూస్ ఏజన్సీస్ ఎంప్లాయిస్ యూనియన్ ల సమావేశం కూడా జరుగుతుందని, దీనికి కాన్ఫడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకాంత్ దీక్షిత్ నేతృత్వం వహిస్తారని తెలిపారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆయా రాష్ట్రాలలోని జర్నలిస్టుల సమస్యలపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని అన్నారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియ కౌన్సిల్ గా మార్చాలని, డిజిటల్, సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్లపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి పలువురు జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ జిల్లాల ఫెడరేషన్ ప్రతినిధులు రేపు 27వ తేదీన బయలుదేరి వెళుతున్నారని మామిడి సోమయ్య తెలిపారు.

# దసరా మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు



**బి ఆర్ టియు జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శివకుమార్**

యూనియన్ నాయకులు తమ ఆటోలకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్ల ఆలయాల వద్ద మొక్కులు చెల్లించుకుంటారు. దీనిలో భాగంగానే మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద మేడ్చల్ ఆటో యూనియన్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ ఆటోలకు సైతం పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతూ ఆటోలపైనే ఆధారపడి జీవిస్తున్న ఆటో యూనియన్ కర్మికులకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ ఆటోల పైనా తమ జీవితాలను చక్కదిద్దుకునే ఆటో యూనియన్ కార్మికుల జీవితాల్లో అధిపెద్ద పండుగ దసరా అని గుర్తు చేశారు, ప్రతి సంవత్సరం దసరా పండుగకు తమకు జీవనాదారం అయిన ఆటోలకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యూ అధ్యక్షులు సంబు ప్రభాకర్, జిల్లా నాయకులు సరవర్, ఆటో యూనియన్ నాయకులు శంకర్, మహేష్, సాయి, సత్యనారాయణ, శ్రీకాంత్, రాజు గౌడ్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాకలి ఐలమ్మ జయంతి వేడు కలు.



సంగారెడ్డి – **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి మాణిక్యం : సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. బ్రిటిష్ కాలంలో తెలంగాణ ప్రజలు ఒకవైపు వలన పాలనపై పోరాటం చేస్తూనే మరియొక వైపు భూస్వాముల వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచినటువంటి ఐలమ్మకు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో అతి శక్తి అయినా చాకలి ఐలమ్మ మన తెలంగాణకు ఉండడం గర్వకారణం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, సి డి సి మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నరసింహులు నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసానికి ప్రతికగా చాకలి ఐలమ్మ సంగారెడ్డి జిల్లా కలెక్టర్.



సంగారెడ్డి– **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : మహనీయుల జీవితాల స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ వల్ల క్రాంతి అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని ఆమె విగ్రహానికి గురువారం పూలమాలవేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ధైర్యానికి ఆత్మవిశ్వాసానికి పూర్తిగా సాకలి ఐలమ్మ అని తెలిపారు. తెలంగాణకు తెగువ చాటి చెప్పినటువంటి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకంగా తీసుకొని ఆత్మగౌరవానికి మనోధైర్యానికి స్త్రీల ఆత్మవిశ్వాసానికి చాకలి ఐలమ్మ సాటి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ:





## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...

తూప్రాన్ **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి నవీన్ : భూస్వాములను, జమీందారులను, పెత్తందారులను ఎదురొడ్డి సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ అని తూప్రాన్ రజక సంఘం పెద్దలు కొనియాడారు.గురువారం తూప్రాన్ లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు తూప్రాన్ పట్టణ%శీ%లో రజక సంఘం ఆధ్వర్యంలో పాత మార్కెట్ సమీపంలోని రజక సంఘా%శీ% నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భ%శీ%గా రజక సంఘం పెద్దలు మాట్లాడుతూమహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నదని ఆన్నారునాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ. ఆమె పోరాటాలు,చరిత్ర ప్రతి గడపకూ చేరాలన్నారు.మనమంతా ఆమె బాటలో నడవడమే ఆమెకు సరైన నివాళన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దలు , నాయకులు పాల్గొన్నారు



# జెండాపల్లి లో యువకుడి మృతి

తూప్రాన్ – **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మండల పరిధిలోని నాగులపల్లి , జెండా పల్లి గ్రామానికి చెందిన అబ్బూరి కృష్ణ ( 40 ) , బుధవారం హైదరాబాద్ వెళ్లి వచ్చి అర్ధరాత్రి పడుకున్న కృష్ణ ఉదయం ఎ%శీ%త పిలిచినా పలకకపోవడంతో తూప్రాన్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించిన వైద్యులు , యువకుడి మరణంతో జండాపల్లిలో కంటతడి పెట్టిన గ్రామవాసులు, మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ,


PAPER ADVERTISEMENT
(FOR MISSING SALE DEED DOCUMENT)

This is informed to the General Public that, SMT. Lata Agarwal, W/o. Ashok Kumar Agarwal Aged about 42 Years, Occupation: - Housewife, residing at 4-70/A, Tarangar, Serilingampally Mandal, Ranga Reddy District, Telangana-500019., has lost the original property document vide sale deed document No. 1272/2021, Dated. 10/08/2021, registered at Kandi Mandal Revenue office, Sanga Reddy District, Telangana, that the property agricultural land in Sy. No. 186/A3/2, Ac. 0.12 gts, bounded by, North: Other remaining land of Vendors being sold to Navin agar, South: others: land of Manik Reddy, East: others: land of K. Ram Reddy, West: others: 100 ft wide road, Situated at Yeddumailaram Village, Kandi Mandal, Sanga Reddy District, while traveling from Miyapur Bus Stop to Lingampally on 26/07/2024, to my residence in the said transit the above-referred document got lost. If anybody has found the above-said property documents, they may contact the undersigned address with all relevant documents as they cannot trace them.

Contact Person Details: - SMT. Lata Agarwal, W/o. Ashok Kumar Agarwal Aged about 42 Years, Occupation: - Housewife, Residing at 4-70/A, Tarangar, Serilingampally Mandal, Ranga Reddy District, Telangana-500019.

Mobile No: - 9440191676.


Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850